## వ్యవసాయ మార్కెట్ ఇంటెలిజెన్స్ కేంద్రం :

మన స్వతంత్ర భారతావని వ్యవసాయ అభివృద్ధి చరిత్రను పరిశీలిస్తే, లోటు ఉత్పత్తి మరియు దిగుమతుల స్థాయి నుండి మిగులు ఉత్పత్తిగా వ్యయసాయ రంగం అభివృద్ధి చెందినది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గత 75 సంవత్సరాలుగా ఉత్పత్తి ఆధారిత వ్యవసాయమును చేయటం జరుగుచున్నది. పెరుగుతున్న జనాభాకనుగుణంగా ఆహార భద్రతను కల్పించటంలో వ్యవసాయ రంగం ప్రముఖ పాత్ర పోషిస్తుంది. గడిచిన కొన్ని సంవత్సరాలుగా, పెరుగుతున్న సాగు వ్యయం వ్యవసాయదారుల నికర ఆదాయం పై ప్రతికూల ప్రభావం చూపుతుంది. దీనికి సరైన సాగు మరియు వ్యవసాయ మార్కెటింగ్ విధానాలు రైతులకు చేరకపోవడమే ముఖ్య కారణంగా చెప్పవచ్చు. రైతుల ఆర్థిక స్థితి పురోగాభివృద్ధికి ఖచ్చితమైన మార్కెట్ సమాచారం ఎంతగానో తోడ్పడుతుంది.

వ్యవసాయ మార్కెట్ పరిశోధనల ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయములో వ్యవసాయ ఆర్థిక శాస్త్ర విభాగం, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, లాం, గుంటూరులో ప్రధాన వ్యవసాయ పంటల ముందస్తు ధరలను అంచనా వేయుటకు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన వారి ఆర్థిక సహాయంతో వ్యవసాయ మార్కెట్ ఇంటెలిజెన్స్ కేంద్రం ఒక పరిశోధనా పధకంగా స్థాపించబడి, 2018-19 సంవత్సరం నుండి కార్యకలాపాలను సాగించుచున్నది.

### కేంద్ర ముఖ్య ఉద్దేశ్యాలు :

- రాష్ట్రంలోని ప్రధాన వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ ధరలను వివిధ దశలలో నిరంతరం అంచనా వేయటం.
- రైతులకు మరియు మార్కెట్ భాగస్వాములకు విస్తారంగా ముందస్తు ధరల సమాచారం చేరవేయుట.
- రాష్ట్ర మరియు ప్రాంతాల వారీగా వ్యవసాయ ఉత్పత్తుల, వ్యాపార మరియు వర్తక సమాచారాన్ని విశ్లేషించి నివేదికలు తయారు చేయుట.
- పంటల వారీగా క్రయ విక్రయ సూచికలు మరియు వ్యవసాయ ఉత్పత్తుల ధరల ధోరణి ఎప్పటికప్పుడు విశ్లేషించుట.
- పంటల వారీగా విశ్లేషాత్మకమైన నివేదికలను తయారు చేసి ఎప్పటికప్పుడు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌లో పొందుపరచటం (www.angrau.ac.in).
- శాస్త్రీయంగా పరిశోధన వ్యాసాలను తయారు చేసి తగు సలహాలతో ప్రచురించటం.

వ్యవసాయ మార్కెట్ ఇంటెలిజెన్స్ కేంద్రము, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రస్తుతం 11 రకాల ప్రధాన వ్యవసాయ ఉత్పత్తుల (వేరుశనగ, ప్రత్తి, మిరప, పసుపు, మినుము, కంది, పెసర, శనగ, మొక్కజొన్న, బెల్లం, మరియు జొన్న) మార్కెట్ అంచనా ధరలను నిరంతరంగా, వివిధ ధఫాలలో అంచనాలను తయారు చేసి రైతులకు అందించడం జరుగుతున్నది. విత్తే ముందు రైతులు వివిధ పంటల ధరలను తెలుసుకోవటం వలన ఏ పంటకు ఏ ధర వస్తుందో తెలుసుకొని పంటల సరళిని తదనుగుణంగా నిర్ణయించుకోవటానికి అవకాశం ఉంటుంది. మార్కెట్ అంచనా ధరలు కోత ముందు తెలుసుకోవటం వలన రాబోయే నెల రెండు నెలల్లో ఏ ధర పలుకుతుందో తెలుసుకొని నిల్వ ఉంచుకోవాలా ? లేక అమ్ముకోవాలా ? అనే నిర్ణయం తీసుకోవడానికి వెసులుబాటు కల్పిస్తాయి.

రాబోయే రెండు నెలలలో పంటలకు అంచనా ధరలు శాస్త్రీయ పద్ధతులతో విశ్లేషించిన మార్కెట్ సమాచారాన్ని, వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖలలో నమోదు కాబడిన సుమారుగా 50 లక్షల వ్యవసాయదారుల ఫోన్ నంబర్లకి నిరంతరంగా వివిధ దశలలో ముద్రిత మరియు శ్రవణ సమాచారాన్ని తెలియజేయటంతో పాటు వివిధ మాస పత్రికలు (వ్యవసాయం, రైతు భరోసా మొదలగునవి), సమావేశాలు మరియు ప్రసార మాధ్యమాల ద్వారా చేరవేయటం జరుగుచున్నది. ఈ సమాచారమును వ్యవసాయ విశ్వవిద్యాలయ విస్తరణ విభాగాలకు, అన్నపూర్ణ కృషి ప్రసార సేవ (ఎ.కె.పి.ఎస్.) ప్రాజెక్టుకు, ప్రభుత్వ వ్యవసాయ (రైతు భరోసా కేంద్రాలు) మరియు మార్కెటింగ్ శాఖల వారికి అందించడం జరుగుచున్నది. గడిచిన సంవత్సరానికి గాను ఈ కేంద్రం ముందస్తు మార్కెట్ ధరల సమాచార పత్రాలను ప్రచురించి రైతులకు సమాచారం చేరవేయడం జరిగింది. ఈ సమాచార ఖచ్చితత్వాన్ని 86.53 - 94.6% గా ధృవీకరించటం హర్షనీయం.

ఈ కేంద్రం 2023-24 సంవత్సరంలో సాగు చేసే వివిధ రకాలు పంటల ముందస్తు ధరలను పంట కోత సమయంలో ఏ విధంగా ఉండునో అంచనా వేయడం జరిగింది. ఈ ముందస్తు ధరలను అంచనా వేయుటకు 16 నుండి 28 సంవత్సరాల నెలవారీ మార్కెట్ ధరలను కంప్యూటర్ల ద్వారా విశ్లేషించి, రైతులు మరియు మార్కెట్ భాగస్వామ్యుల నుంచి సేకరించిన సమాచారంతో జోడించి, తుది అంచనా ధరలను నిర్ధారించడం జరుగుచున్నది. ఈ విశ్లేషణ ఫలితాలను మరియు మార్కెట్ సర్వేలను అనుసరించి 2023-24 పంట కోత సమయంలో ప్రధాన పంటలకు మార్కెట్ ధరలు ఏవిధంగా ఉండునో ఈక్రింది పట్టికలో ఇవ్వడం జరిగినది.

| సం. | పంటలు | కనీస మద్దతు ధర (MSP) | అంచనా ధరలు (క్వి. / రూ.) | అంచనా ధరలు వర్తించు సమయం |
|---|---|---|---|---|
| 1. | ప్రత్తి | 6080 & 6380 | 6,850-7,200 | ఖరీఫ్ 2023-24 పంట కోత దశ |
| 2. | మిరప(సాధారణ రకాలు) | - | 14,500-17,500 | |
| | మిరప (ప్రత్యేక రకాలు) | - | 19,500-23,500 | |
| 3. | పసుపు (కాయలు) | - | 4,700-5,100 | |
| | పసుపు (కొమ్ములు) | - | 5,600-6,100 | |
| 4. | మొక్కజొన్న | 1962 | 1,950-2,200 | |
| 5. | జొన్న (హైబ్రీడ్) | 2970 | 2,100-2,300 | |
| | జొన్న (మాల్ దండి) | 2990 | 2,600-2,850 | |
| 6. | కందులు | 6600 | 5,800-6,400 | |
| 7. | మినుములు | 6600 | 6,000-6,400 | |
| 8. | పెసలు | 7755 | 6,600-7,200 | |
| 9. | శనగ | 5335 | 4,850-5,150 | |
| 10. | వేరుశనగ | 5820 | 5,600-6,100 | |
| 11. | బెల్లం | - | 3,150-3,400 | |

**గమనిక :** పైన తెలిపిన ధరలను వివిధ పంటల ముఖ్య మార్కెట్లలో గత 16 నుండి 28 సంవత్సరాల ధరలను విశ్లేషించి అంచనా వేయడం జరిగింది. పంట రకము, నాణ్యత, అంతర్జాతీయ ధరలు, ఎగుమతి లేదా దిగుమతి పరిమితుల మూలంగా లేదా ప్రసుత్త ప్రభుత్వ జోక్యం వల్ల రైతులకు శాశ్వత పంటల కొనుగోలు కేంద్రాల ద్వారా గిట్టుబాటు/ మద్దతు ధర లభించే అవకాశం ఉన్నందున అంచనా ధరలలో మార్పు ఉండవచ్చును. కావున, భవిష్యత్తులో పంట ధరల మార్పునకు ఈ కేంద్రం ఏ విధమైన బాధ్యత వహించదు.

## ఖరీఫ్ 2023 పంటల ప్రణాళిక :

ఖరీఫ్‌లో సరైన సమయంలో ఋతుపవనాలు ప్రవేశించినట్లయితే పట్టిక. 3 లో నేల స్వభావాన్ని బట్టి ఏ ఏ పంటలు ఎప్పటివరకు విత్తుకొనవచ్చునో వివరించబడినది. ఋతుపవనాల రాక ఆలస్యమై ప్రధాన పంటలు విత్తుకొనలేని పరిస్థితులలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎప్పటికప్పుడు విడుదల చేసే ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను పరిగణనలోనికి తీసుకొని పంటలను సాగు చేసుకోవాలి.

**పట్టిక 3 : రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో నేలల స్వభావం, పంటల సరళి మరియు విత్తు సమయం**

| రాయలసీమ | | | | కోస్తా ఆంధ్ర | | | |
|---|---|---|---|---|---|---|---|
| తేలిక నేలలు | | బరువు నేలలు | | తేలిక నేలలు | | బరువు నేలలు | |
| పంట | విత్తుటకు చివరి తేది | పంట | విత్తుటకు చివరి తేది | పంట | విత్తుటకు చివరి తేది | పంట | విత్తుటకు చివరి తేది |
| వేరుశనగ | జూలై 31 | జొన్న | జూలై 31 | చిరుధాన్యాలు | జూలై 15 | పెసలు | జూన్ 30 |
| పెసలు | జూన్ 30 | మాఘీ జొన్న | సెప్టెం-బరు 30 | సజ్జ | జూలై 15 | మినుము | జూలై మొదటి పక్షం |
| చిరుధాన్యాలు | జూలై 31 | ఆముదం | జూలై 31 | కొర్ర | జూలై 15 | సజ్జ, జొన్న, మొక్కజొన్న, రాగి | జూలై 31 |
| జొన్న | జూలై 31 | కంది | జూలై 31 | జొన్న | జూలై 15 | రాగి | జూలై 31 |
| కంది | జూలై 31 | కొర్ర, రాగి | ఆగష్టు 31 | | | | |
| ఆముదం | జూలై 31 | సజ్జ | జూలై 31 | రాగి | జూలై 31 | ప్రత్తి | ఆగష్టు మొదటి పక్షం |
| వేరుశనగ + కంది | జూలై 31 | ప్రత్తి | జూలై 31 | కంది | జూలై 31 | మినుము/పెసర/ సోయాచిక్కుడు+కంది | జూలై 31 |
| వేరుశనగ + సజ్జ | జూలై 31 | కొర్ర + సజ్జ | జూన్ 30 | పెసలు | జూన్ 30 | మినుము/పెసర/ సోయాచిక్కుడు+ప్రత్తి | జూలై 31 |
| వేరుశనగ + ఆముదం | జూలై 31 | పెసర, మినుము | జూలై 15 | ప్రత్తి | జూలై 31 | ప్రత్తి + కంది | ఆగష్టు మొదటి పక్షం |


**మార్కెట్ ధరల సమాచారం మరియు వాతావరణాధారిత వ్యవసాయ సలహాల గురించి సంప్రదించాల్సిన చిరునామా :**

**డా॥ జి. సుబ్బారావు**
అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రిసర్చ్,
ఆర్.ఎ.ఆర్.ఎస్., లాం.


**డా॥ టి. ప్రతిమ**
ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి),
ఆర్.ఎ.ఆర్.ఎస్., తిరుపతి.

**డా॥ జి. రఘునాథ రెడ్డి**
ప్రధాన శాస్త్రవేత్త (ఎకానిమిక్స్),
ఆర్.ఎ.ఆర్.ఎస్., లాం.

**డా॥ యం. రత్నం**
ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి),
ఆర్.ఎ.ఆర్.ఎస్., లాం.


శ్రీ శోభకృత్ నామ సంవత్సరం

# వాతావరణం - పంటల ఉత్పత్తి - ధరల విశ్లేషణ



ANGRAU


**ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం**
లాం, గుంటూరు - 522 034, ఆంధ్రప్రదేశ్.

# శ్రీ శోభకృత్ నామ సంవత్సరము

## వాతావరణం - పంటల ఉత్పత్తి - ధరల విశ్లేషణ

### వాతావరణం :

ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా వ్యవసాయ ఆధారిత రాష్ట్రం. రాష్ట్రంలోని పంటల విస్తీర్ణం, పంటల సరళి మరియు పంటల దిగుబడి ముఖ్యంగా నైరుతి ఋతుపవనాల ప్రవేశం, విస్తరణ, పంట కాలంలో వీటి ద్వారా లభించే వర్షపాతం తదితర అంశాలపై ఆధారపడి ఉంటుంది. రాష్ట్రంలో జూన్ నుండి సెప్టెంబరు వరకు నైరుతి ఋతుపవనాల ప్రభావం వలన, అక్టోబరు నుండి డిసెంబరు వరకు ఈశాన్య ఋతుపవనాల ప్రభావం వలన వర్షాలు కురుస్తాయి. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో నైఋతి ఋతుపవనాల ప్రభావం ఉండగా దక్షిణ కోస్తా మరియు రాయలసీమ ప్రాంతాలలో మాత్రం నైరుతి ఋతుపవన వర్షాలతో పాటు ఈశాన్య ఋతుపవనాల ప్రభావంతో కూడా వర్షాలు కురుస్తాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంవత్సర సాధారణ వర్షపాతం 895 మి.మీ కాగా, నైఋతి ఋతుపవనాల ద్వారా కోస్తా జిల్లాలలో 64 శాతం, రాయలసీమలో 42 శాతం చొప్పున మరియు ఈశాన్య ఋతుపవనాల ద్వారా కోస్తా ప్రాంతంలో 33 శాతం మరియు రాయలసీమలో 25 శాతం చొప్పున వర్షపాతం నమోదు అవుతున్నది.

సాధారణంగా నైరుతి ఋతుపవనాలు జూన్ మొదటి వారంలో రాష్ట్రంలో ప్రవేశించి, జూన్ మూడవ వారం లోపల రాష్ట్రమంతటా విస్తరిస్తాయి. గడచిన ఐదు సంవత్సరాలలో నైరుతి ఋతుపవనాల ప్రవేశం, వర్షపాత విస్తరణ వివరాలు పరిశీలించినట్లైతే, ఋతుపవనాలు జూన్ 6-10 తేదీల మధ్య రాష్ట్రంలో ప్రవేశించి, జూన్ మూడవ వారంలో అన్ని జిల్లాలకు విస్తరించాయి. 2022 వ సంవత్సరంలో నైరుతి ఋతుపవనాలు మే 29వ తేదీన కేరళలో మొదలై, కొంత ఆలస్యంగా జూన్ 13న రాష్ట్రంలోని రాయలసీమ ప్రాంతంలోను, జూన్ 15న కోస్తా ప్రాంతంలోను ప్రవేశించి జూన్ 20వ తేది నాటికి రాష్ట్రమంతటా విస్తరించాయి. అదే విధంగా అక్టోబర్ 23వ తేదిన నైరుతి ఋతుపవనాలు రాష్ట్రం నుంచి నిష్క్రమించగా, 29 అక్టోబరున ఈశాన్య ఋతుపవనాలు కోస్తా ప్రాంతం లోనికి ప్రవేశించి అక్టోబరు 30న రాయలసీమలో విస్తరించి జనవరి 12వ తేది 2023 నాటికి రాష్ట్రం నుంచి పూర్తిగా నిష్క్రమించాయి. 2022 వ సంవత్సరంలో నైరుతి మరియు ఈశాన్య ఋతుపవన కాలంలో సంభవించిన అల్పపీడనాలు మరియు తుఫానుల ప్రభావంతో రాష్ట్రంలో తగినంత వర్షపాతం నమోదయినప్పటికి, ఈ వర్షపాతం కొన్ని పంటలకు అనుకూలంగా ఉండి మరికొన్ని పంటలపై ప్రతికూల ప్రభావాన్ని చూపించింది.

### 2022 వ సంవత్సరం దీర్ఘకాలిక వాతావరణ సూచనలు - పరిశీలన :

2022వ సంవత్సరంలో భారత వాతావరణ విభాగం, న్యూ ఢిల్లీ వారు, నైరుతి ఋతుపవనాల సమయంలో (జూన్-సెప్టెంబర్) సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని దీర్ఘకాలిక ముందస్తు సూచనలు ఇవ్వడం జరిగినది. 2022 జూన్ నుండి సెప్టెంబర్ వరకు కురిసిన వర్షపాత వివరాలను గమనించినట్లైతే ఆంధ్రప్రదేశ్‌లో సాధారణ వర్షపాతం నమోదైనది.

ఆంధ్రప్రదేశ్‌లో నైరుతి ఋతుపవనాల సమయంలో (జూన్-సెప్టెంబరు, 2022) 574.7 మి.మీ. సాధారణ వర్షపాతమునకు గాను, 583.2 మి.మీ. (1.5%) వర్షపాతం నమోదు అయినది. ప్రాంతాల వారీగా విశ్లేషించి చూసినట్లయితే, నైరుతి ఋతుపవనాల కాలంలో, ఉత్తర మరియు దక్షిణ కోస్తాలో - 9.7 మరియు 1.7 శాతం చొప్పున రాయలసీమలో 9.4 శాతం చొప్పున సాధారణ వర్షపాతం నమోదయినది (పట్టిక 1). జిల్లాల వారీగా విశ్లేషించి చూసినట్లయితే నైరుతి ఋతుపవనాల కాలంలో, శ్రీకాకుళం (3.6%), విజయనగరం (19.3%), పార్వతిపురం మన్యం (10.4%), అల్లూరి సీతారామరాజు (10.2%), విశాఖపట్నం (-3.1%) మరియు అనకాపల్లి (0.1%) జిల్లాలలో సాధారణ వర్షపాతం నమోదు అయినది. కాకినాడ జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే అధిక వర్షపాతం (22.5%) నమోదైనది. డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ (14.0%), తూర్పు గోదావరి (10.9%), పశ్చిమ గోదావరి (7.2%), ఏలూరు (14.9%), కృష్ణ (-1.7%), ఎన్.టి.ఆర్ (-11.5%) మరియు గుంటూరు (5.2%) జిల్లాలలో సాధారణ వర్షపాతం నమోదు అయినది. బాపట్ల జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే అధిక వర్షపాతం (20.5%) నమోదైనది. పల్నాడు (-10.0%), ప్రకాశం (-12.8%), శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు (4.9%), కర్నూలు (6.9%) మరియు నంద్యాల (-9.5%) జిల్లాలలో సాధారణ వర్షపాతం నమోదు అయినది. అనంతపురము (40.5%) మరియు శ్రీ సత్యసాయి (45.5%) జిల్లాలలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదు అయినది. వై.ఎస్.ఆర్ (-7.0%), అన్నమయ్య (17.0%), చిత్తూరు (5.3%) మరియు తిరుపతి (-6.5%) జిల్లాలలో సాధారణ వర్షపాతం నమోదు అయినది.

అంధ్రప్రదేశ్‌లో ఈశాన్య ఋతుపవనాల సమయంలో (అక్టోబరు-డిసెంబరు, 2022) 285.5 మి.మీ. సాధారణ వర్షపాతమునకు గాను, 310.4 మి.మీ. (8.7%) వర్షపాతం నమోదు అయినది. ప్రాంతాల వారీగా విశ్లేషించి చూసినట్లయితే ఈశాన్య ఋతుపవనాల కాలంలో, ఉత్తర మరియు దక్షిణ కోస్తాలో -5.8 మరియు 9.9 శాతం చొప్పున, రాయలసీమలో 13.5 శాతం చొప్పున సాధారణ వర్షపాతం నమోదైనది (పట్టిక 1). జిల్లాల వారీగా విశ్లేషించి చూసినట్లయితే ఈశాన్య ఋతుపవనాల కాలంలో, శ్రీకాకుళం (-17.9%), విజయనగరం (-4.0%), పార్వతిపురం మన్యం (-3.1%), అల్లూరి సీతారామరాజు (2.1%), విశాఖపట్నం (-2.5%), అనకాపల్లి (-14.0%), కాకినాడ (0.2%), డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ (-5.8%), తూర్పు గోదావరి (-5.3%) మరియు పశ్చిమ గోదావరి (-4.6%) జిల్లాలలో సాధారణ వర్షపాతం నమోదు అయినది. ఏలూరు (24.3%) జిల్లాలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదు అయినది. కృష్ణ (-0.9%) మరియు ఎన్.టి.ఆర్ (14.5%) జిల్లాలలో సాధారణ వర్షపాతం నమోదు అయినది. గుంటూరు (32.8%) జిల్లాలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదు కాగా బాపట్ల (12.5%) జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదు అయినది. పల్నాడు జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే అధిక వర్షపాతం (35.4%) నమోదైనది. ప్రకాశం (2.6%), శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు (-3.1%), కర్నూలు (16.6%) మరియు నంద్యాల (12.5%) జిల్లాలలో సాధారణ వర్షపాతం నమోదు అయినది. అనంతపురము (42.6%) మరియు శ్రీ సత్యసాయి (58.5%) జిల్లాలలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదు అయనది. వై.ఎస్.ఆర్ (16.2%), అన్నమయ్య (9.7%), చిత్తూరు (8.6%) మరియు తిరుపతి (-2.5%) జిల్లాలలో సాధారణ వర్షపాతం నమోదు అయినది.

రాష్ట్రంలో గడచిన ఐదు సంవత్సరాలలో నైరుతి ఋతుపవనాల సమయంలో నాలుగు సంవత్సరాలు (2018, 2019, 2021, 2022) సాధారణ వర్షపాతం, ఒక సంవత్సరం (2020) సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదైనది. అదే విధంగా ఈశాన్య ఋతుపవనాల సమయంలో ఒక సంవత్సరం (2018) సాధారణం కంటే తక్కువ వర్షపాతం, రెండు సంవత్సరాలు (2019 మరియు 2022) సాధారణ వర్షపాతం మరియు రెండు సంవత్సరాలు (2020 మరియు 2021) సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదు అయినది.

**పట్టిక 1 : రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో వర్షపాత (మి.మీ.) వివరములు (2018-22)**

| ప్రాంతం | సాధారణ వర్షపాతం | | 2018 | | | | 2019 | | | | 2020 | | | | 2021 | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | నై | ఈ | నై | వ్యత్యాసం (%) | ఈ | వ్యత్యాసం (%) | నై | వ్యత్యాసం (%) | ఈ | వ్యత్యాసం (%) | నై | వ్యత్యాసం (%) | ఈ | వ్యత్యాసం (%) | నై | వ్యత్యాసం (%) | ఈ | వ్యత్యాసం (%) |
| ఉత్తర కోస్తా | 734.2 | 272.8 | 753.7 | 2.7 | 151.3 | -44.5 | 725.8 | -1.14 | 274.2 | 0.5 | 760.7 | 3.6 | 373.2 | 36.8 | 853.4 | 16.2 | 259.6 | -4.8 |
| దక్షిణ కోస్తా | 482.7 | 383.4 | 359.2 | -25.6 | 150.3 | -60.7 | 447.6 | 7.2 | 281.9 | -26.4 | 641.7 | 32.9 | 424.8 | 10.8 | 498.7 | 3.3 | 416.9 | 8.8 |
| రాయలసీమ | 406.6 | 237.8 | 241.2 | -40.7 | 79.9 | -66.4 | 418.1 | 2.8 | 195.0 | -17.9 | 672.3 | 65.3 | 309.2 | 30.1 | 456.3 | 12.2 | 436.6 | 83.6 |
| రాష్ట్రం | 556.0 | 296.0 | 474.6 | -14.6 | 129.0 | -56.4 | 532.9 | -4.1 | 245.8 | -16.9 | 704.8 | 26.8 | 370.3 | 25.1 | 607.3 | 9.2 | 368.3 | 24.4 |

| ప్రాంతం | సాధారణ వర్షపాతం * | | 2022 | | | |
|---|---|---|---|---|---|---|
| | నై | ఈ | నై | వ్యత్యాసం (%) | ఈ | వ్యత్యాసం (%) |
| ఉత్తర కోస్తా | 731.2 | 287.4 | 801.9 | 9.7 | 270.8 | -5.8 |
| దక్షిణ కోస్తా | 549.0 | 307.4 | 558.1 | 1.7 | 337.9 | 9.9 |
| రాయలసీమ | 404.9 | 261.3 | 443.1 | 9.4 | 296.6 | 13.5 |
| రాష్ట్రం | 574.7 | 285.5 | 583.2 | 1.5 | 310.4 | 8.7 |

నై : నైరుతి ఋతుపవన కాలం,
ఈ : ఈశాన్య ఋతుపవన కాలం
*సాధారణ వర్షపాతం (కొత్తగా ఏర్పాటైన జిల్లాల వారీగా)
మూలం : ఆర్థిక మరియు గణాంక సంచాలయము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, విజయవాడ

**పట్టిక 2 : జిల్లా వారీగా నైరుతి మరియు ఈశాన్య ఋతుపవన కాలంలో నమోదయిన వర్షపాత (మి.మీ.) వివరములు (2022)**

| క్ర. సంఖ్య | జిల్లా | నైరుతి ఋతుపవన కాలము | | | ఈశాన్య ఋతుపవన కాలము | | |
|---|---|---|---|---|---|---|---|
| | | *సాధారణ వర్షపాతం | 2022 | వ్యత్యాసం (%) | *సాధారణ వర్షపాతం | 2022 | వ్యత్యాసం (%) |
| 1 | శ్రీకాకుళం | 696.4 | 721.3 | 3.6 | 294.3 | 241.7 | -17.9 |
| 2 | విజయనగరం | 667.0 | 795.4 | 19.3 | 262.0 | 251.6 | -4.0 |
| 3 | పార్వతీపురం మన్యం | 764.4 | 843.6 | 10.4 | 196.3 | 190.3 | -3.1 |
| 4 | అల్లూరి సీతారామరాజు | 895.0 | 986.1 | 10.2 | 208.2 | 212.5 | 2.1 |
| 5 | విశాఖపట్నం | 588.3 | 570.0 | -3.1 | 365.3 | 356.0 | -2.5 |
| 6. | అనకాపల్లి | 681.9 | 682.4 | 0.1 | 306.0 | 263.0 | -14.1 |
| 7. | కాకినాడ | 670.1 | 820.8 | 22.5 | 300.5 | 301.0 | 0.2 |
| 8. | డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ | 779.0 | 888.3 | 14.0 | 396.1 | 373.2 | -5.8 |
| 9. | తూర్పు గోదావరి | 775.9 | 860.1 | 10.9 | 232.6 | 220.2 | -5.3 |
| 10. | పశ్చిమ గోదావరి | 794.0 | 851.2 | 7.2 | 312.9 | 298.6 | -4.6 |
| 11. | ఏలూరు | 765.2 | 879.4 | 14.9 | 184.0 | 228.7 | 24.3 |
| 12. | కృష్ణ | 645.4 | 634.4 | -1.7 | 303.6 | 301.0 | -0.9 |
| 13. | ఎన్.టి.ఆర్. | 732.2 | 648.0 | -11.5 | 198.1 | 226.9 | 14.5 |
| 14. | గుంటూరు | 571.9 | 601.7 | 5.2 | 221.7 | 294.5 | 32.8 |
| 15. | బాపట్ల | 504.6 | 608.1 | 20.5 | 322.6 | 362.8 | 12.5 |
| 16. | పల్నాడు | 486.1 | 437.4 | -10.0 | 198.2 | 268.3 | 35.4 |
| 17. | ప్రకాశం | 366.2 | 319.5 | -12.8 | 384.7 | 394.8 | 2.6 |
| 18. | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు | 320.3 | 336.1 | 4.9 | 646.0 | 625.9 | -3.1 |
| 19. | కర్నూలు | 401.1 | 428.9 | 6.9 | 147.2 | 171.7 | 16.6 |
| 20. | నంద్యాల | 504.2 | 456.4 | -9.5 | 151.9 | 170.9 | 12.5 |
| 21. | అనంతపురం | 319.7 | 449.2 | 40.5 | 139.3 | 198.7 | 42.6 |
| 22. | శ్రీసత్యసాయి | 356.5 | 518.8 | 45.5 | 170.8 | 270.7 | 58.5 |
| 23. | వై.ఎస్.ఆర్. | 405.0 | 376.5 | -7.0 | 226.0 | 262.7 | 16.2 |
| 24. | అన్నమయ్య | 380.0 | 444.5 | 17.0 | 288.1 | 316.0 | 9.7 |
| 25. | చిత్తూరు | 458.7 | 483.1 | 5.3 | 352.3 | 382.5 | 8.6 |
| 26. | తిరుపతి | 414.3 | 387.5 | -6.5 | 615.1 | 599.9 | -2.5 |
| | **ఆంధ్రప్రదేశ్** | **574.7** | **583.2** | **1.5** | **285.5** | **310.4** | **8.7** |

* సాధారణ వర్షపాతం (నూతనంగా ఏర్పాటైన జిల్లాల వారీగా)

మూలం : ఆర్థిక మరియు గణాంక సంచాలయము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, విజయవాడ.

**2023 వ సంవత్సరానికి (శ్రీ శోభకృత్ నామ సంవత్సరం) దీర్ఘకాలిక ముందస్తు వాతావరణ సూచనలు :** సాధారణంగా భారత వాతావరణ సంస్థ, న్యూఢిల్లీ వారు 2023 వ సంవత్సరపు ముందస్తు వాతావరణ అంచనాలను ఏప్రిల్ నెలలో విడుదల చేస్తారు. ఏప్రిల్ నెల తరువాత జూన్ మొదటి వారంలో సవరించబడిన ముందస్తు వాతావరణ సూచనలను భారత వాతావరణ శాఖ తెలియజేస్తుంది.